ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 91
సంచిక : 210
పేజీలు : 3

మంగళవారం, ఏప్రిల్ 14, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## గ్రామీణ వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ

- **మోతాదుకు మించి మందులను రోగులకు**



**టీ మీడియా,ఏప్రిల్13, ములకలపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో మోతాదుకు మించి మందులను రోగులకు అందిస్తూ వైద్యం చేస్తున్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల గ్రామీణ వైద్యులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ షోకాజ్ నోటీసులు( జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మండలంలో ఆర్ఎంపీ వైద్యులపై అందిన ఫిర్యాదు మేరకు ఆయన సిబ్బందితో కలిసి ములకలపల్లి మండలంలోని పలు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తనిఖీ చేశారు.తనిఖీలలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలు అధిక స్థాయి యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్స్, లోకల్ అనస్థీటిక్ ఔషధాలు, ఐవి ఫ్లూయిడ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అదేవిధంగా క్లినికల్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలిపి పారవేయడం గమనించారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో వైద్యం పేరిట వారు చేస్తున్న వైద్యం ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారిందని నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్లకు షోకాజ్

మిగతా 2లో

# బార్‌లా మారిన వైన్స్ షాపులు











- **ట్రాఫిక్ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలు**
- **21 సంవత్సరాల లోపు వారికి అమ్మకాలు**

**టీ మీడియా, ఏప్రిల్ 13,ఖమ్మం బ్యూరో:** మద్యం దుకాణాల సంఖ్య నియంత్రణలో ఉన్నప్పటికీ, అమలు దశలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.నిబంధనలు కఠినంగా అమలు చేయకపోతే "నియంత్రిత మద్యం విధానం" కేవలం కాగితం మీదే మిగిలిపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.రోడ్డు ప్రమాదాలు, గృహ హింస కేసులు పెరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు.గ్రామాల్లో మహిళల నుంచి నిరసనలు పెరుగుతున్నాయి.కొన్ని చోట్ల ఉదయం ముందుగానే షాపులు ఓపెన్రా త్రి పది తర్వాత కూడా , ల్ట్ షాపుల ద్వారా నిబంధనలకు అతీతంగా అమ్మకాలువిక్రయాలు కొనసాగుతున్నాయి. స్థానికంగా టైమింగ్స్ మార్చి గందరగోళం సృష్టించిన ఘటనలు ఉన్నాయి. మైనర్లకు అమ్మకాలునియమాలు ఉన్నప్పటికీ, కాలేజీ యువతకు సులభంగా మద్యం లభిస్తోంది.అధిక ధరలకు విక్రయాలుబిల్లులు ఇవ్వకుండా కస్టమర్లను మోసంచేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన టైమింగ్‌లు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచే విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. టి మీడియా, ప్రత్యేక కథనం,,

ప్రభుత్వం అమలు చేస్తున్న 2025--2027 మద్యం పాలసీ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 2,620 రిటైల్ మద్యం దుకాణాలు (ఏ4 )షాపులు) ఉన్నాయి.ఈ షాపులు 2025--2027 లైసెన్స్ కాలానికి కేటాయించబడ్డాయి. ఖమ్మం జిల్లాలో మొత్తం 122 మద్యం దుకాణాలకు లైసెన్సులు జారీ అయినట్లు సమాచారం. ఈ షాపులు మండలం వారీగా విస్తరించి ఉండగా, పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ మండలాల్లో ఎక్కువగా ఉన్నట్లు ప్రాథమిక విశ్లేషణ చెబుతోంది.ముఖ్యంగా ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, వైరా, మధిర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో షాపులు ఉండడం గమనార్హం. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారుల సమీపంలో కూడా కొన్ని షాపులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.తెల్లవారుజామునే కొన్ని షాపుల ముందు క్యూలు కనిపిస్తున్నాయి.షట్టర్ సగం ఎత్తి గోప్యంగా విక్రయాలుగ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా సరఫరాపోలీసుల కంటికి చిక్కకుండా లోకల్ సెటిల్మెంట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

**మద్యం విక్రయాలపై ప్రభుత్వం నియమాలు**

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మాత్రమే విక్రయం,21 సంవత్సరాల లోపు వారికి అమ్మకాలు నిషేధంఅవసరమైతే ఐ డి ప్రూఫ్ చెక్ చేయాలి , లైసెన్స్ ఉన్న ప్రదేశంలో మాత్రమే అమ్మాలి,బాటిల్ ధరపై గరిష్ఠంగా 30% మాత్రమే అదనపు ఛార్జ్,షాప్ లైసెన్స్, ప్లాన్ స్పష్టంగా ప్రదర్శించాలి,గ్రామాల్లో, స్కూల్స్ దగ్గర, రెసిడెన్షియల్ ప్రాంతాల్లో పరిమితులు. 5. బెల్ట్ షాపులపై చర్యలుఅక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు .బెల్ట్ షాపులు (అనధికార విక్రయ కేంద్రాలు) పూర్తిగా నిషేధం. లైసెన్స్ ఉ చట్టపరమైన నిబంధనలుచెల్లుబాటు అయ్యే ఎక్సైజ్ లైసెన్స్ తప్పనిసరి .లైసెన్స్‌ను షాప్‌లో స్పష్టంగా ప్రదర్శించాలి.లైసెన్స్ కాలపరిమితి ముగియకముందే రీన్యువల్ చేయాలి.స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలి.భద్రతా చర్యలుషాప్‌లో సీ సీటీవీ కెమెరాలు ఉండాలి.అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలి.గందరగోళం, గొడవలు నివారించేందుకు సెక్యూరిటీ ఏర్పాటుచేయాలి.నిబంధనలు ఉల్లంఘిస్తే:భారీ జరిమానాలు,తాత్కాలిక సస్పెన్షన్,లైసెన్స్ రద్దు.

**ఖమ్మం జిల్లా మద్యం షాపులు**

ఖమ్మం అర్బన్ మండలం:001- ఖమ్మం టౌన్ (వైరా రోడ్ ప్రాంతం) ,002 - రామన్నపేట,003 - బాలాజీ నగర్,004 - మయూరి సెంటర్,005 - బస్టాండ్ ఏరియా, 006 - ఎస్.ఆర్.నగర్ ,007 - మమత రోడ్ ,008 - ఓల్డ్ క్లబ్ రోడ్, ఖమ్మం రూరల్ మండలం:009 - ముత్తగూడెం,010 -- పండురంగాపురం,011 -- వెలగపూడి,012 -- తిమ్మాపురం,013 -- తల్లాడ రోడ్ జంక్షన్సత్తుపల్లి ,014 -- సత్తుపల్లి టౌన్,015 -- మార్కెట్ ఏరియా,016 -- బస్టాండ్.017 -- రామచంద్రపురం:వైరా :018 -- వైరా టౌన్,019 -- మార్కెట్ రోడ్,020 -- లంకపల్లి,మధిర :021 -- మధిర టౌన్,022 -- రైల్వే స్టేషన్ ఏరియా,023 -- బొనకల్ రోడ్ ఎర్రుపాలెం :024 -- ఎర్రుపాలెం,025 -- గూడెం,026 -- కూసుమంచి రోడ్కూసుమంచి :027 -- కూసుమంచి,028 -- నాయకన్ గూడెం,029 -- పాలేరూ ఏరియా,తల్లాడ:030 -- తల్లాడ,031 -- కలకొడిమ,032 -- నరసాపురం,కామేపల్లి :033 -- కామేపల్లి034 -- గూడూరు,035 -- రాఘవపురం, కొణిజర్ల :036 -- కొణిజర్ల037 -- గుబ్బలపల్లి038 -- పెద్దగోపవరం నేలకొండపల్లి 039 -- నేలకొండపల్లి040 -- చెన్నారెడ్డి పల్లి,041 -- రాజేశ్వరపురం, బోనకల్:042 -- బోనకల్,043 -- చింతకాని,044 -- రావులపాడు, చింతకాని:045 -- చింతకాని,046

మిగతా 3లో

## రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

- **జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా,ఏప్రిల్13, చుంచుపల్లి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన




ప్రవర్తన అవసరమన్నారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు.కొన్ని జిల్లాలో అమలు చేస్తున్న "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని,

మిగతా 3లో

## మంత్రి తుమ్మలను కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**టీ మీడియా,ఏప్రిల్13, దమ్మపేట:** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, అశ్వరావుపేటకు కొత్తగా ఎన్నికైన మునిసిపల్ కౌన్సిలర్లు మునిసిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ నాయకత్వంలో మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించారు.స్థానిక శాసనసభ్యుడితో కలిసి మంత్రి తుమ్మల వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ తో పాటు కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. అశ్వరావుపేట పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన అశ్వరావుపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా అశ్వరావుపేట ఉండటంతో ఈ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రజల మన్నలను పొందాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గిడ్డంగుల సంస్థ చైర్మన్

**టీ మీడియా,ఏప్రిల్13, కూసుమంచి:** ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం గుర్రాలపాడు గ్రామంలో ఖమ్మం గ్రానైట్ మార్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యమే ప్రధానమని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..పేద ప్రజలు నివాసం ఉంటున్న ఈ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మంచి వైద్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు.



## డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించిన చైర్మన్, కమీషనర్

**టీ మీడియా,ఏప్రిల్13, సత్తుపల్లి:** సత్తుపల్లిలోని ఒకటో వార్డులో కొనసాగుతున్న డ్రైనేజీ క్లినింగ్ పనులను సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రిహానా కమల్ పాషా, మున్సిపల్ కమిషనర్ నరసింహ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక కౌన్సిలర్ మట్టా ప్రసాద్ తో కలిసి వార్డులోని పలు వీధుల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనుల తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... పట్టణంలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, డ్రైనేజీల్లో పూడిక తీత పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మట్టా ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ నరసింహ. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## బండి ముత్తమ్మకు సండ్ర ఘన నివాళి

**టీ మీడియా,ఏప్రిల్13, కల్లూరు:**
మండల పరిధిలోని రఘునాథ బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి నరసింహారావు మాతృమూర్తి బండి ముత్తమ్మ దశదిన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన సండ్ర వెంకట వీరయ్య,కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సంతాపభరిత వాతావరణంలో ముత్తమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రార్థించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ బాబు, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ పెడకండి రామకృష్ణ, కాటమనేని వెంకటేశ్వరరావు, కుసునూరు శ్రీనివాసరావు, కావటి నరసయ్య, మాజీ సర్పంచ్ కుక్క అంజన్ రావు, ఉప సర్పంచ్ చల్లగుండ్ల వెంకటేశ్వరరావు, ఖమ్మంపాటి లక్ష్మణరావు, వార్డు సభ్యులు పొనుగుమాటి శ్రీనివాసరావు, బలుసుపాటి జగ్గయ్య,కుక్క మారేశ్వరరావు,జానపాటి రామారావు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ

నోటీసులు జారీ చేశారు. ఆరు రోజులలోపు తమ వివరణాత్మక సమాధానాలు సమర్పించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సి హెచ్ ఐ పి ఓ డా.ప్రతాప్,డిపిఎమ్ఓ మోహన్ పాల్గొన్నారు.

# ఆందోళన కరంగా వ్యవసాయ మార్కెట్ పనులు



**- మిర్చి పంట భారీగా వస్తే రవాణాకు ఇబ్బందులు**

**-మార్కెట్ కమిటీ మాజీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ**

**టీ మీడియా,ఏప్రిల్13,ఖమ్మం:** వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు ఆందోళన కరంగా సాగుతున్నాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ ఆరోపించారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ త్రీ టౌన్ ప్రాంత ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.150కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయిలో మోడల్ మిర్చి మార్కెట్గా తీర్చిదిద్దుతున్నామంటూ చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలిస్తే ముందస్తు ప్రణాళిక లేమితో పూర్తి వాస్తు దోషంగా జరుగుతున్నట్లుగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం చేపట్టే మార్కెట్ విషయంలో ముందుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి సలహాలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. మార్కెట్ లోపలి ప్రాంగణాన్ని పెంచుతూ చుట్టూ ఉన్న రోడ్లన్నింటినీ తగ్గించడం వల్ల భవిష్యత్తుల్లో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెడుతుందన్నారు. మార్కెట్ చుట్టూ ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్లను కుంచించి 25అడుగులు ఉండేలా చేయడం అభివృద్ధి ఎలా అవుతుందో పాలకులు సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం నగరంలోని రోడ్లన్నింటినీ వెడల్పు చేస్తుంటే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి జరిగే మార్కెట్ చుట్టు ఉన్న రోడ్లను తగ్గించడం సరైనది కాదన్నారు. భవిష్యత్తులో మార్కెట్కు పెద్ద మొత్తంగా మిర్చి తరలివస్తే మార్కెట్లోకి వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాక గ్రెయిన్ మార్కెట్ ప్రధాన గేటు నుంచి లోపలి కి వెళ్లే రోడ్డును తొలగించి భారీ షెడ్లను నిర్మించడం పూర్తి వాస్తుదోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. భారీ వాహనాలు మార్కెట్ లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా ప్రస్తుత మార్కెట్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. త్రీటౌన్ ప్రాంతానికి గుండెకాయ లాంటి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిని ప్రణాళిక లేమితో చేపట్టి రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేయడం బాధాకరమన్నారు. సంక్రాంతి నాటికే మోడల్ మార్కెట్ పనులు పూర్తి చేసి రైతులకు అప్పగిస్తామని చెప్పిన అధికారులు.. ఆ దిశగా పనులు ముగించకపోవడం మార్కెట్ లో పనులు జరిగే తీరు ను తెలియ జెస్తుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్లో లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందని.. మోడల్ మార్కెట్ పనులు పూర్తయ్యే నాటికి అంతర్జాతీయ స్థాయి మార్కెట్కు తగినట్లుగా ఉద్యోగుల నియామకం చేపట్టాలని కోరారు.అంతేకాక అంతర్జాతీయ మిర్చి హబ్ గా తయ్యారయ్యే మార్కెట్ కు అనుగుణంగా రైతులకు అవసరమైన సౌకర్యాలను సైతం సమకూర్చాలన్నారు. ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజీ, గోదాముల నిర్మాణం చేపట్టి రైతులు ఉచితంగా పంటలను దాచుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన షెడ్లఆనవాళ్లు లేకుండా చేసిన అధికారులు, వాటికి వేలం వేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పసుమర్తి రామ్మోహన్రావు బిఆర్ఎస్ నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# సీతారామ నీళ్లు సింగరేణికి ఇవ్వాలి..

**సీపీఐ(ఎం) వినతి**

**కాలువలు మా భూముల్లోనే..**

**నీళ్లు మాత్రం మండలానికి లేవా?**



**టీ మీడియా,ఏప్రిల్13,సింగరేణి(కారేపల్లి):** సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి నీళ్లు ఇప్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సింగరేణి మండల ప్రజావాణిలో సోమవారం తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్ల లో సింగరేణి మండలానికి ఏ ప్రాజెక్టు ద్వారా చుక్కనీరు అందలేదని, వర్షాదారం, చెరువులు, బోర్లపైనే ఆధారపడి వ్యవసాయం నడుస్తుందన్నారు. ప్రతివృష్టి అనావృష్టి పరిస్థితిలో సింగరేణి మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వినతిలో తెలిపారు. సింగరేణి మండలలోని రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, పాటిమీదిగుంపు మీదిగా సీతారామ ప్రాజెక్టు నీటిని కాలువ ద్వారా తరలించే పనులు జరుగుతున్నాయన్నారు.కాలువల కోసం మండల రైతుల భూములు కోల్పోతున్నా చుక్కనీరు మండలానికి అందే అవకాశం లేదన్నారు. ప్రాజెక్టు డిజైన్ మార్చి సింగరేణి మండలానికి నీరు అందించాలని కోరారు.కాలువలకు భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అమలు చేయలేదన్నారు.ఇచ్చిన పరిహారంలో అవకతవకలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. వీటిని విచారించి న్యాయం చేయాలని మెరుగైన పరిహారం నిర్వాసితులకు అందాలని వినతిలో డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించినవారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ఆదెర్ల వినయ్, నల్లబెల్లి ప్రతాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వేతన ఒప్పంద జాప్యం



**-లేబర్ జాయింట్ కమిషనర్‌కు ఐఎన్టీయూసీ వినతి**

**టీ మీడియా,ఏప్రిల్13, బూర్గంపహాడ్:** బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న 14వ వేతన ఒప్పందం జాప్యంపై ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు వరంగల్ లోని లేబర్ జాయింట్ కమీషనర్ (జేసీఎల్) కార్యాలయంలో సోమవారం సూపరింటెండెంట్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఐటీసీ పరిశ్రమలో కార్మికుల విషయంలో అటు గుర్తింపు సంఘం ఇటు ఐటీసీ యాజమాన్య నిర్లక్ష్య ధోరణి కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. యాజమాన్యం గుర్తింపు సంఘంతో గత ఆరు నెలల నుంచి 14వ వేతన ఒప్పందంపై చర్చలు సాగిస్తున్నా ఉత్పత్తి 70 వేల టన్నుల నుంచి 8 లక్షల టన్నులకు పెరిగినా కార్మికుల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత 13, ప్రస్తుత 14వ వేతన ఒప్పందం ప్రస్తుత గుర్తింపు సంఘం చేస్తున్నా కార్మికులకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రతి కార్మికుడికి రూ.22 వేలు పెంపు సాధిస్తామని, 100 శాతం అన్లిమిటెడ్ మెడికల్ సౌకర్యం కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.12 లక్షలు సాధిస్తామని, పరిశ్రమ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 10 గ్రాముల గోల్డ్ కాయిన్ గిఫ్ట్ సాధిస్తామని, శ్రీరామ నవమికి పెయిడ్ హాలిడే సాధిస్తామని, మ్యాన్ పవర్ తగ్గించకుండా, రిక్రూట్‌మెంట్ విధానం ఈఎస్పీ బదిలీ-ఎంప్లాయ్ అయ్యేలా అగ్రిమెంట్ చేస్తామని, వీడీఏ పాయింట్‌కు రూ.6 చొప్పున పెంపు చేస్తామని హామీలు ఇచ్చి కార్మికులతో ఓట్లు వేయించుకుని గెలిచి ఆ హామీలను మరిచి ఆరునెలలుగా వేతన ఒప్పందంలో జాప్యం వహిస్తున్నారని మండిపడ్డారు.ప్రస్తుతం ఐటీసీ యాజమాన్యం నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మరోవైపు కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కాంట్రాక్టు కార్మికులు 19 రోజులుగా దీక్షలు చేస్తున్నా వారి సమస్యలను పట్టించుకోకుండా యాజమాన్యం ఒంటెద్దు పోకడలకు పోతుందని మండిపడ్డారు. యాజమాన్యం కార్మికులను పట్టించుకోకుంటే రేపో మాపో కార్మికులు సమ్మెబాట పట్టే అవకాశం లేకపోలేదని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు వినోద్, సలీమ్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సాయిరాం, కూచిపూడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కార్మిక శక్తి ఏంటో ఐటీసీ యాజమాన్యానికి చూపుతాం

## కాంట్రాక్టు కార్మిక సంఘాల జేసీకి పెరుగుతున్న మద్దతు

**టీ మీడియా,ఏప్రిల్13, బూర్గంపహాడ్ :** కార్మికుల శక్తి ఏమిటో తమ పోరాటం ద్వారా ఐటీసీ యాజమాన్యానికి చూపిస్తామని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్‌పాషా హెచ్చరించారు. సోమవారం 19వ రోజు దీక్షా శిబిరాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీఆర్టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ బాధ్యులు సదానందం సందర్శించి దీక్షల్లో కూర్చున్న కాంట్రాక్టు కార్మికులు సందిపాము బాబు, దార్ల కవిత, ముష్టికుంట వెంకటరమణ, వట్టం కవిత, కడబోయిన చంద్రకళ, మేకల రమేశ్‌కు సంఘీభావం ప్రకటించారు.ఇప్పటికే 18 రోజులుగా జరుగుతున్న రిలే దీక్షలకు పలు పార్టీల నాయకులు, మాజీ ప్రతినిధులతో పాటు కార్మిక సంఘాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుండటంతో జేఏసీ నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పోరాటాన్ని ముందుకు సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా 19 రోజులుగా దీక్షలు చేస్తున్న కార్మికులను ఐటీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో తాము కార్మికులకు అండగా ఉంటామన్నారు. 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకుండానే కాలం ముగిసిపోయిందన్నారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఐటీసీ యాజమాన్యానికి పట్టనట్లుగా ఉన్నాయని, కార్మిక సమస్యల పరిష్కారంలో ఐటీసీ యాజమాన్యం తాత్సారం చేస్తే మున్ముందు పోరాటం మరింత ఉధృతమవుతుందని,




సమ్మెబాట సైతం కార్మికులు పడతారని హెచ్చరించారు. కార్మిక సంఘ నాయకులను చర్చలకు పిలిచి వారి సమస్యలను యాజమాన్యం పరిష్కరించకుంటే మున్ముందు నిరసనలు ఉంటాయని, పోరాటం ఉధృతంగా ఉంటుందన్నారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు శేషమ్మ, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, దారా రాము, సమ్మక్క, ప్లాంటేషన్ మహిళా కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.





## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు

### ప్రైవేట్ దళారుల చేతుల్లో మోసపోతున్న అన్నదాతలు

**టీ మీడియా,ఏప్రిల్13,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మొక్కజొన్న పంట కోతలు పూర్తయి మార్కెట్‌కు తీసుకువస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ అధికారిక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ పంటను ప్రైవేట్ దళారులకే అమ్ముకానికి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో మార్కెట్ ధర కంటే తక్కువ రేటుకు మొక్కజొన్న కొనుగోలు చేస్తూ దళారులు రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందకపోవడంతో పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని వాపోతున్నారు.ముఖ్యంగా చిన్న, సన్నకారు ,కౌలు రైతులు అత్యవసర ఖర్చుల కోసం తక్షణమే డబ్బు అవసరం కావడంతో దళారులు చెప్పిన ధరకు పంటను విక్రయించాల్సి వస్తోందని తెలిపారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సింగరేణి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## వ్యవసాయ కుటుంబం కుమారుడి రాష్ట్ర స్థాయి ప్రతిభ

### 994 మార్కులతో ఇంటర్‌లో మెరిసిన పాటి వర్షిత్



**టీ మీడియా,ఏప్రిల్13,సింగరేణి (కారేపల్లి):**ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో కారేపల్లి మండలం చీమలపాడు గ్రామానికి చెందిన పాటి వర్షిత్ ఎంపీసీ విభాగంలో 994/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచాడు.

పాటి శ్రీనివాసరావు -- ఉమ దంపతుల కుమారుడైన వర్షిత్ చిన్ననాటి నుంచే చదువులో చురుకుదనం కనబరిచేవాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు పిల్లల ఉన్నత చదువుల కోసం జిల్లా కేంద్రం ఖమ్మంకు వెళ్లి ప్రైవేట్ హాస్టల్ నిర్వహిస్తూ జీవనోపాధి సాగించడంతో పాటు పిల్లలను ఉన్నతంగా చదివించారు.ఖమ్మంలోని నారాయణ జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం చేసిన వర్షిత్, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించి కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.వర్షిత్ విజయంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.



## తహసీల్దార్ కార్యాలయానికి వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

**టీ మీడియా, ఏప్రిల్ 13 ,కొణిజర్ల :**తనికెళ్ల గ్రామానికి చెందిన కవిడ రామారావు (వీరయ్య కుమారుడు) తన అన్న( శ్రీనివాసరావు) జ్ఞాపకార్థంగా కొణిజర్ల తహసీల్దార్ కార్యాలయానికి వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్యూరిఫైయర్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రామారావు చేసిన ఈ సేవను అభినందిస్తూ, ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి, గడల భాస్కర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి పరీక్ష



**టీ మీడియా ,ఏప్రిల్13,మహబూబాబాద్ :**మహబూబాబాద్ మండలం అనంతారం మోడల్ స్కూల్ లో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను, అడ్మిషన్ పొందడానికి ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదవడానికి ఆన్లైన్లో అప్లై చేసిన విద్యార్థులకి ఈనెల 19వ తేదీన ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గండి ఉపేందర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. హాల్ టికెట్లను elanganams.cgg.gov.in "వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసు చేసుకోవచ్చుని తెలిపారు. పరీక్షకు విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లాంటిది వెంట తీసుకురావాలని సూచించారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**టీ మీడియా,ఏప్రిల్13, బూర్గంపహాడ్ :** ప్రజలు, వాహనదారులు రహదారి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్ అన్నారు. సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా 'అరైవ్-అలైవ్' కార్యక్రమం చేపట్టి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ అరైవ్ అంటే ఇంటి నుండి బయటకు ఎలా వెళ్లామో... అలైవ్ అంటే అంతే సురక్షితంగా ఇంటికి రావడం అని తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఆ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ప్రమాదాలకు నిలయమైన ప్రదేశాల్లో గుంతలు ఉంటే తాత్కాలికంగా పూడ్చించాలని, మూలమలుపుల వద్ద పెరిగే పిచ్చి చెట్లు, ముళ్లపొదలు తొలగించాలని పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజుకు సూచించారు అన్ని పంచాయతీల్లో సర్పంచులు ఈ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను అందరి బాధ్యత తీసుకుని ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం సారపాక పంచాయతీ కార్యాలయంలో కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ గుండె వెంకన్న, డీటీ సమ్మయ్య, అదనపు ఎస్ఐ దేవ్సింగ్, న్యాయవాది భజన సతీష్, స్థానిక నాయకులు భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి బర్ల ప్రభాకర్, పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సత్కారం

**టీ మీడియా,ఏప్రిల్13, బూర్గంపహాడ్ :** ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బూర్గంపహాడ్ గురుకులం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, గురుకులం ప్రిన్సిపాల్ హరిత సోమవారం విద్యార్థులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ద్వితీయ సంవత్సరంలో ఎ.సంజన ఎంపీసీలో 992, పి.రమ్య బైపీసీలో 992 మార్కులు సాధించగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో సవీరా 467, బైపీసీలో డి.రమ్యశ్రీ 435 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు.






## క్రాంతి మార్పు కోసం పనిచేశారు.

**టీ మీడియా,ఏప్రిల్13, ములకలపల్లి:** సమాజంలో మార్పు కోసం క్రాంతి పని చేశారని పలువురు వక్తలు కొనియాడారు. మావోయిస్టుగా పనిచేసి తర్వాత కాలంలో జర్నలిస్ట్ గా పనిచేస్తూ మార్చి 30వ తేదీన గుండెపోటుతో మృతి చెందిన పోతుగంటి బ్రహ్మం (క్రాంతి) సంతాపసభను ఆయన స్వగ్రామమైన ములకలపల్లి మండలంలోని తిమ్మంపేట నిర్వహించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు క్రాంతి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటైన సంతాప సభలో పలువురు మాట్లాడారు. క్రాంతి ధైర్యవంతుడని నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అని మావోయిస్టుగా పనిచేసి పోలీసు అరెస్టు తర్వాత జర్నలిస్టుగా తన ప్రయాణాన్ని ప్రారంభించి పాత్రికేయ వృత్తికి న్యాయం చేశారని ఆయన సేవలను కొనియాడారు.అనేక సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి పనిచేశారన్నారు. తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నెమలిని రెస్క్యూ చేసిన అటవీ అధికారులు

**టీ మీడియా,ఏప్రిల్13, ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో అటవీ శాఖ అధికారులు ఓ ఇంటి నుండి నెమలిని రెస్క్యూ చేశారు. ప్రత్యక్ష సాక్షులు, అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొద్ది రోజుల క్రితం నుండి తీర్థాల గ్రామానికి చెందిన మాలోతు కిషన్ అనే వ్యక్తి ఇంట్లో సుమారు ఏడాది వయసు గల నెమలి ఉన్నట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో కూసుమంచి అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె.వి.రామారావు ఆధ్వర్యంలో అటవీ శాఖ బృందం గ్రామాని చేరుకుని కిషన్ ఇంట్లో ఉన్న నెమలిని స్వాధీనం చేసుకున్నారు. నెమలికి ఆరోగ్య పరీక్షల అనంతరం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే అర్బన్ పార్క్ లో వదిలివేయడం జరుగుతుందని, ఏదేని అనారోగ్య సమస్యలు ఉంటే రెస్క్యూ సెంటర్ కు తరలిస్తామన్నారు. పంట పొలాల్లో క్రిమి సంహారక మందులు పిచికారి చేయడం ద్వారా పొలాలకు వచ్చిన నెమలి స్పృహ తప్పి పడిపోవడంతో ఇంటికి తీసుకు వచ్చినట్లు తెలుస్తుందన్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తాసీల్దార్ నాగరాజు, పంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- కలెక్టర్ అంకిత్
- తక్షణ చర్యలకు జిల్లా అధికారులకు ఆదేశాలు

**ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలి**

**టీ మీడియా,ఏప్రిల్13, పాల్వంచ**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి అందిన వినతిపత్రాలు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, గృహనిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్‌తో కలసి స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర సంబంధిత అధికారులతో మండలాల వారీగా అందిన సమస్యలను నేరుగా చర్చించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి వినతిపత్రాన్ని సమగ్రంగా పరిశీలించి సమస్యల మూలాలను గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. అనంతరం వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని, ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాల్వంచ, గాంధీనగర్‌కు చెందిన మంగళగిరి నాగమ్మ తనకు సర్వే నం. 817/36లో భూమి ఉన్నప్పటికీ భూభారతి ఆన్లైన్‌లో నిషేధిత భూమిగా చూపిస్తున్నారని, దాన్ని తొలగించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం కొత్త తాండ గ్రామపంచాయతీకి చెందిన గ్రామ ప్రజలు తమ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో 4.5 కిలోమీటర్లు ప్రయాణించి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బార్‌లా మారిన వైన్స్ షాపులు

**మొదటిపేజీ తరువాయి**

-- నాగులవంచ047-- బసవపురం,ముదిగొండ :048 -- ముదిగొండ049 -- వేములనర్వా,050 -- వల్లభిఇలా మొత్తం 122 షాపులు అన్ని మండలాల్లో విభజించబడ్డాయి.

**మండలం వారీ ట్రెండ్**

ఖమ్మం అర్బన్ : ఎక్కువ షాపులు,సత్తుపల్లి / వైరా : రెండవ స్థానం,మధిర / ఎర్రుపాలెం :మధ్యస్థాయి,చిన్న మండలాలు : తక్కువ షాపులుఉన్నయి.నిబంధనలు కఠినంగా ఉన్నా అమలు బలహీనంగా ఉండటంతో,"మైనర్లకు మద్యం అందుబాటులోకి వస్తోంది" అనే విమర్శలు పెరుగుతున్నాయి.ఎక్సైజ్ శాఖ అప్పుడప్పుడు దాడులు చేస్తున్నప్పటికీ,స్థానిక స్థాయిలో నియంత్రణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.నిబంధనలు అతిక్రమిస్తున్న తీరు

**గ్రౌండ్ స్థాయిలో అనేక ఉల్లంఘనలు వెలుగులోకి**

1 టైమింగ్స్ ఉల్లంఘనకొన్ని చోట్ల ఉదయం ముందుగానే షాపులు ఓపెన్రాత్రి పది తర్వాత కూడా విక్రయాలు కొనసాగుతున్నాయి.స్థానికంగా టైమింగ్స్ మార్చి గందరగోళం సృష్టించిన ఘటనలు ఉన్నాయి2. బెల్ట్ షాపులు గ్రామాల్లో అనధికారిక బెల్ట్ షాపులు పెరుగుతున్నాయి.లైసెన్స్ ఉన్న షాపుల నుంచే సరఫరా జరుగుతుందన్న ఆరోపణలు3. మైనర్లకు అమ్మకాలు నియమాలు ఉన్నప్పటికీ, యువతకు సులభంగా మద్యం లభిస్తోంది.4. ధరల మోసం:ఎమ్ ఆర్ పికంటే అధిక ధరలకు విక్రయాలు,బిల్లులు ఇవ్వకుండా కస్టమర్లను మోసం.5. నిబంధనలకు విరుద్ధంగా స్థాపన,నివాస ప్రాంతాల్లో, స్కూల్స్ దగ్గర షాపులు,అనుమతి లేకుండా షాప్ మార్పులు.. పబ్లిక్ డ్రింకింగ్ షాపుల ముందే మద్యం సేవించడం. బిల్లుల్లో ఒకటి, స్టాక్‌లో మరోటిఅక్రమంగా నిల్వ చేసి బ్లాక్‌లో అమ్మకాలు, బయట షాప్ మూసి ఉన్నట్టు చూపించిలోపల గోప్యంగా మద్యం అమ్మకాలు, న్యూ ఇయర్, పండగల సమయంలో డబుల్ రేట్లు , కొన్ని షాపులు లోకల్ లీడర్ల ఆధీనంలో నడుస్తున్నాయన్న ఆరోపణలు,అనుమతి లేని బార్ సెటప్.



**అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం**

సామాజిక ప్రభావం యువతలో మద్యం అలవాటు పెరుగుతోంది.ం ోడ్డు ప్రమాదాలు, గృహ హింస కేసులు పెరుగుతున్నాయి. షాపుల వద్ద గుంపులు, మద్యం సేవనం,ఈవెనింగ్ టైమ్‌లో మహిళలకు ఇబ్బందులు. తెలంగాణలో మద్యం దుకాణాల ముందస్తు ఓపెనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే,నియమాలు ఉన్నా అమలు లేకుండా పోతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది.

# డీసీసీ నూతన కమిటీ బాధ్యతలు స్వీకరణ

**టీ మీడియా,ఏప్రిల్13, ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ కమిటీ లో నూతనంగా అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ద్వారా ఎంపికైన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, కోశాధికారి, అధికార ప్రతినిధులకు, కార్యదర్శులకు, ఎగ్జిక్యూటివ్ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంను మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకార మహోత్సం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ ,గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, సహకార మార్కెటింగ్,చేనేత డ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , మట్టా రాగమయి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొంటారని తెలిపారు. సభ్యులు అందరు సకాలంలో విచ్చేయాలని కోరారు.



# 'సత్వర న్యాయం అందే విధంగా కృషి'

**-- న్యాయమూర్తులు ఎం.నాగరాజు, జి.సంపూర్ణ ఆనంద్**

**టీ మీడియా, ఏప్రిల్ 13, రామగిరి: ॥**

న్యాయవాదులు ఆశించిన విధంగానే ఎక్కడ పని చేసినా సత్వర న్యాయం అందే విధంగా కృషి చేస్తామని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు, నల్లగొండ జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సంపూర్ణ ఆనంద్ తెలిపారు. మానవతా దృక్పథం ఉన్నచోట న్యాయం, ధర్మం నిలబడుతుందన్నారు. న్యాయం,ధర్మం పట్ల అంకితభావంతో ప్రతి ఒక్కరం పనిచేయాలన్నారు. సోమవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా, నల్లగొండ జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సంపూర్ణ ఆనంద్ రంగారెడ్డి జిల్లా కోర్టుకు చైర్మన్, ల్యాండ్ రిఫార్మ్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌గా, అలాగే రెండవ అదనపు జిల్లా డ సెషన్స్ జడ్జి కోర్టు, అదనపు సెషన్స్ జడ్జి కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సమావేశానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. వృత్తిరీత్యా బదిలీపై వెళ్లడం అనేది సహజమైన ప్రక్రియలో భాగమైనప్పటికీ, బదిలీపై వెళ్తున్న సందర్భంలో న్యాయవాదులు బాధను వ్యక్తం చేయడం మేము కూడా సహజంగా బాధపడే



విషయం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాయవాదులతో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది అన్నారు. ఉన్నతాధికారుల మరియు న్యాయవాదుల సహకారంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతన బిల్డింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తీసుక రావడంలో శక్తి వంచన లేకుండా పని చేశామన్నారు. లోక్ అదాలత్ లో కూడా నల్లగొండ జిల్లాకు మంచి స్థానం రావడంలో అధికారులు న్యాయవాదులు అందించిన సహకారం ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్,సీనియర్ న్యాయవాదులు రామచందర్ రావు, మునగాల నారాయణరావు, నూకల నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, జి.జవహర్ లాల్, మేడ మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్, నూకల సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి, కోశాధికారి ఎండి ఫిరోజ్, గేమ్స్ సెక్రటరీ నారబోయిన ప్రసన్నకుమార్, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పులిజాల కార్తీక్, రామకృష్ణ, సుమశ్రీ, నాంపల్లి భాగ్యమ్మ, పందుల సైదులు, దువ్వ గీత, ఎం.ప్రగతి, కే ఎన్ కుమార్ పాల్గొన్నారు